## అధ్యాయము 2

# మోషే జీవిత తొలి దశ

అధ్యాయము 1లోని ఐగుప్తీయుల చేత ఇశ్రాయేలీయుల హింసను గూర్చిన కథనమును అధ్యాయము 2 కొనసాగిస్తుంది. ఇది కథను ఒకే కుటుంబము మరియు ఆ కుటుంబములో జన్మించిన కుమారుని గూర్చి మాత్రమే కుదించి చెప్పబడింది. ఇక్కడ నుండి నిర్గమకాండము చివరి వరకు, పుస్తకము మోషే చుట్టూ తిరుగుతూ ఉంటుంది. వాస్తవానికి, Pentateuch అను మొదటి ఐదు పుస్తకాలు మోషే కథగా చెప్పవచ్చు, ఆదికాండము మరియు నిర్గమ. 1 ఆ కథకు ఉపోద్ఘాతంగా పనిచేస్తుంది. మోషే 120 సంవత్సరాలు నివసించాడు, మరియు అతని జీవితము మూడు నలబై - యేండ్ల కాలములుగా చెప్పవచ్చు (అపో. 7:23; నిర్గమ. 7:7; ద్వితీ. 34:7). మొదటి నలబై యేండ్లు, ఐగుప్తులో రాజరికంగా జీవించాడు (2:1-15). అతని రెండవ జీవితకాలము, మిద్యానులో గొర్రెల కాపరి (2:16-4:17). అతని చివరి జీవతకాలము ఇశ్రాయేలీయుల నాయకుడిగా జీవించాడు (నిర్గమ. 4:18-ద్వితీ. 34:8).

మోషే, ఒక అందమైన కుమారునిగా, ఇశ్రాయేలీయుల యొక్క మగబిడ్డలు చంపబడుటకు విధించబడినప్పుడు జన్మించాడు (2:1, 2; 1:22). అతని తల్లిదండ్రులిద్దరూ లేవీయకాండము గోత్రమునకు చెందినవారే. మోషే తల్లి అతని దాయగలిగినంత కాలము దాచింది, తరువాత ఒక పెట్టెలో నదితీరాన రెల్లులో ఉంచింది, అక్కడ ఫరో కుమార్తె ఆయనను కనుగొనింది (2:2-6). మోషే సహోదరి బిడ్డ కొరకు హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని తెస్తానని చెప్పింది. ఆమె విన్నపము అంగీకరించబడినప్పుడు, మోషే సొంత తల్లే అతనికి దాది అయ్యింది (2:7-9).

ఇశ్రాయేలు బానిసను కొడుతున్నటువంటి ఐగుప్తీయుడను మోషే చంపేంత వరకు ఫరో ఇంట్లోనే అతడు పెంచబడ్డాడు. ఐగుప్తీయుడను చంపి మరియు పాతిపెట్టిన దినము తరువాత, ఇద్దరు పోట్లాడుచున్న ఇశ్రాయేలీయులను విడదీయుటకు ప్రయత్నించినప్పుడు, అతని నేరము తెలిసిపోయిందని మోషే కనుగొన్నాడు. అతడు ఐగుప్తు నుండి పారిపోయి, ఫరో ఉగ్రత నుండి తప్పించుకొన్నాడు (2:10-15).

ఐగుప్తును విడిచిపెట్టినప్పుడు, మోషే మిద్యానుకు పారిపోయెను. అక్కడ, మిద్యాను యాజకుని యొక్క ఏడుగురు కుమార్తెలను రక్షించెను. ఫలితంగా, యాజకుడు తన కుమార్తెయైన సిప్పోరాను మోషేకు భార్యగా ఇచ్చెను మరియు వారికి గెర్షోము అను పేరుగల కుమారుడు కలిగెను (2:16-22).

మరోవైపు, ఐగుప్తులో, ప్రాణమును తీయజూచిన ఫరో చనిపోయెను. హెబ్రీ ప్రజలు తమ బానిసత్వంలోమూల్గుచున్నారు, కానీ దేవుడు మాత్రం వారిని విడిపించుటకు

ఏర్పాట్లు చేస్తున్నాడు (2:23-25).

## మోషే జననము మరియు జీవిత తొలి దశ (2:1-10)

**[1]లేవి వంశస్థుడొకడు వెళ్లి లేవి కుమార్తెను వివాహము చేసికొనెను [2]ఆ స్త్రీ గర్భవతియై కుమారుని కని వాడు సుందరుడై యుండుట చూచి మూడు నెలలు వానిని దాచెను. [3]తరువాత ఆమె వాని దాచలేక వానికొరకు ఒక జమ్ముపెట్టె తీసికొని, దానికి జిగటమన్నును కీలును పూసి, అందులో ఆ పిల్లవానిని పెట్టి యేటియొడ్డున జమ్ములో దానిని ఉంచగా, [4]వానికేమి సంభవించునో తెలిసికొనుటకు వాని అక్క దూరముగా నిలిచియుండెను. [5]ఫరో కుమార్తె స్నానము చేయుటకు ఏటికి వచ్చెను. ఆమె పనికత్తెలు ఏటియొడ్డున నడుచుచుండగా ఆమె నాచులోని ఆ పెట్టెను చూచి, తన పనికత్తె నొకతెను పంపి దాని తెప్పించి [6]తెరచి ఆ పిల్లవాని చూచినప్పుడు ఆ పిల్లవాడు యేడ్చుచుండగా చూచి వానియందు కనికరించి - వీడు హెబ్రీయుల పిల్లలలో నొకడనెను. [7]అప్పుడు వాని అక్క ఫరో కుమార్తెతో నీకొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్లి హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా అనెను. [8]అందుకు ఫరో కుమార్తె - వెళ్లుమని చెప్పగా ఆ చిన్నది వెళ్లి ఆ బిడ్డ తల్లిని పిలుచుకొని వచ్చెను. [9]ఫరో కుమార్తె ఆమెతో - ఈ బిడ్డను తీసికొనిపోయి నాకొరకు వానికి పాలిచ్చి పెంచుము, నేను నీకు జీతమిచ్చెదనని చెప్పగా, ఆ స్త్రీ ఆ బిడ్డను తీసికొనిపోయి పాలిచ్చి పెంచెను. [10]ఆ బిడ్డ పెద్దవాడైన తరువాత ఆమె ఫరో కుమార్తె యొద్దకు అతని తీసికొని వచ్చెను, అతడు ఆమెకు కుమారుడాయెను. ఆమె - నీటిలోనుండి ఇతని తీసితినని చెప్పి అతనికి మోషే అను పేరు పెట్టెను.**

**వచనములు 1, 2.** వాక్యము మోషేను గూర్చి అనేక సత్యాలను తెలియజేస్తుంది. మొదటిగా, అతడు **లేవి** గోత్రము నుండి వచ్చినవాడు. అతని వంశపారంపర్యం తల్లిదండ్రులిద్దరి నుండి కనిపిస్తుంది, అది అతని వంశమును ఒత్తి చెప్తుంది. తరువాత ఇశ్రాయేలీయుల యొక్క యాజక గోత్రముగా లేవి గోత్రము దేవుని చేత ఎన్నుకొనబడింది.

రెండవదిగా, చిన్నవాడిగా, మోషే **సుందరుడు** (טוֹב, *tob*). హెబ్రీ పదం అర్థం అనేక అర్థచ్ఛాయాభేదం కలిగియుంటుంది అందులో "ఆహ్లాదకరమైన," "అనుగుణ్యమైన," మరియు "మంచిది" అను వాటిని కలిగియుంటుంది.[1] అతడు "దివ్యమైన శిశువు" అని NRSV చెప్తుంది.

మూడవదిగా, మోషే ఇశ్రాయేలీయుల యొక్క శ్రమ కాలంలో జన్మించెను. హెబ్రీయులకు పుట్టిన మగశిశువులను నాశనం చేయమని ఫరో ఐగుప్తీయులకు ఆజ్ఞాపించెను (1:22). ఆమె బిడ్డను రక్షించుకొనుటకు (ఇప్పటివరకు పేరు పెట్టబడలేదు[2]) మోషే తల్లి **మూడునెలలు వానిని దాచెను.**

**వచనములు 3, 4. మోషే** దాచిపెట్టుటకు వీలుకానంత పెద్దవాడైనప్పుడు, అతని తల్లి అతనిని **జమ్ము పెట్టెలో** ఉంచెను. **నైలు నది యొడ్డున ఆ** బుట్టను తేలియాడునట్లు ఉంచింది. ఈ కార్యం వ్యంగ్యంతో నిండియుంది: హెబ్రీ శిశువులను నదిలో పడవేయుమని

ఐగుప్తీయులకు ఫరో ఆజ్ఞాపించెను (1:22) కానీ మోషే తల్లి మాత్రం అతనిని రక్షించుటకు ఆయనను నదిలో ఉంచింది. అప్పుడు **వానికేమి సంభవించునో తెలిసికొనుటకువాని అక్కను** (ఇప్పటివరకు పేరు ఇంకను చెప్పబడలేదు) హెచ్చరించెను. ఈ కార్యాలలో విశ్వాసమును అభ్యసించుటలో హెబ్రీ రచయితే మోషే తల్లిదండ్రులకు పెరిచ్చాడు (హెబ్రీ. 11:23).

KJV "జమ్ము పెట్టెను" జమ్ము ఓడ"గా సూచిస్తుంది కానీ NRSV దానిని "బెరడు పెట్టెగా" పిలుస్తుంది. "పెట్టె" లేదా "ఓడ" అని అనువదించబడినది ఏంటంటే תֵּבָה (*thebah*), ఆది. 6-9లో నోవహు ఓడకు ఉపయోగించబడినది కూడా ఇదే పదం. వాస్తవానికి, హెబ్రీ బైబిల్లో కేవలం ఈ రెండు వాఖ్యభాగాలలో మాత్రమే ఈ పదం కనిపిస్తుంది. మోషేను రక్షించిన ఆ చిన్న పడవను గూర్చి పాఠకుడు చదివినప్పుడు జీవితమును రక్షించే మరొక పడవను జ్ఞాపకం చేసుకోవాలని రచయిత యొక్క అభిప్రాయం. ఈ రెండు "ఓడలు" జల నిరోధంగా ఉండుటకు **కీలును** పూయబడియుండెను (ఆది. 6:14 చూడండి).

**వచనము 5.** మోషే, అతని చిన్న ఓడలో, **జమ్ములో** (סוּף, *sup*) ఉంచబడెను మరియు **ఫరో కుమార్తె చేత** అది కనుగొనబడెను. ఈ ఐగుప్తు రాకుమారి ఎవరో, వాక్యములో చెప్పబడలేదు. ఫరోకు అనేకమంది భార్యలు మరియు పిల్లలు ఉన్నారనడంలో సందేహం లేదు. మోషే రాజరికమైన హక్కులతో అంతఃపురంలో నివసించాడని బైబిల్ స్పష్టం చేస్తుంది, మోషే తదుపరి ఐగుప్తు రాకుమారి అయిన హత్షేప్సుట్ (Hatshepsut) ద్వార కనుగొనబడతాడని లేదా మోషే ఐగుప్తుకు తరువాత రాజు కాబోతాడని చెప్పలేము.

శిశువును ఆ స్థలంలో ఉంచుట ద్వార మోషే తల్లి వివేకము గలదా? ఫరో కుమార్తె స్నానం చేసే స్థలం అదేనని ఆమెకు తెలుసా? కనీసం, బహుశా రాకుమారి మోషే స్నానము చేయు స్థలము మోషే తల్లికి తెలుసు. రాకుమారికి ఆమె కుమారునిపై కనికరపడుతుందను నిరీక్షణతో ఆమె కుమారుని అక్కడ ఉంచెను.

**వచనములు 6-9.** మోషే తల్లికి ఫలితం తెలుసో లేదో గాని, కుమారుని **దుఃఖము** రాజు గారి కుమార్తె హృదయంలో **కనికరం** కలిగించెను. ఫలితం ఏంటంటే ఫరో కుమార్తె తన సొంత కుమారునిగా అతని పెంచెను. సహోదరి సలహా వలన, మోషే **తల్లి** తన సొంత రొమ్ముల యొద్ద పాలిచ్చుచు **ఆయనకు దాదిగా** ఉందనడం, గమనార్హం. దీని కంటే ఎక్కువ, ఈ కార్యమును చేయుటకు ఆమెకు జీతమియ్యబడింది! చాల యేండ్లు తన సొంత ఇంట్లో పెంచుటకు ఆమె అనుమతించబడింది. ఇప్పటి పిల్లలతో పోలిస్తే మునుపటి పిల్లలను త్వరగా పాలు తాగుట మాన్పించేవారు కారు, హన్నా మరియు తన కుమారుడైన సమూయేలు కథలో ఈ వాస్తవము కనబడుతుంది (1 సమూ. 1:20-28; 2:11).

**వచనము 10.** పాలు తాగుట మాన్పించిన తరువాత, మోషే **ఫరో కుమార్తె యొక్క కుమారునిగా** పెంచబడ్డాడు. తన సొంత తల్లితో సహా తన అనుబంధాలను ఇచ్చిన పిమ్మట, ఆయన జన్మతోనే ఇశ్రాయేలీయుడని తెలిసికొని మరియు పరలోకము మరియు భూలోకము యొక్క సత్యమైన ఒకే దేవునియందు నమ్మికయుంచుచు

ఎదిగాడు. ఈ కథనములో వ్యగ్యం ఎక్కువగా ఉంది: ఇశ్రాయేలీయులను విస్తరించకుండ ఆపుటలో మాత్రమే ఫరో విఫలమవ్వడం కాదు గాని, ఇశ్రాయేలును కుంటు పరచడం కొరకు ఆయన చేసిన ప్రయత్నాల వలన, ఇశ్రాయేలీయులను విడిపించువాడు తన సొంత ఇంట్లోనే పెంచబడ్డాడు. శిశువుగా, విమోచకుడు తన సొంత హెబ్రీ తల్లి ద్వారా ఫరో ఖర్చుతో పెంచబడ్డాడు.

ఐగుప్తీ తల్లి చేతనే **మోషే** అను పేరు కూడా కుమారునికి ఇవ్వబడింది. హెబ్రీలో, ఈ పేరుకు అర్థం “నీటి నుండి తీయబడినవాడు.” అయితే, “మోషే” అను పదము ఐగుప్తీ పదము, ఇది “Rameses” మరియు “Thutmose” అను పేర్లలో కనిపిస్తుంది. ఇది నిర్గమకాండమునకు ఐగుప్తీ నేపథ్యమును గూర్చి తెలుపుటకు అదనపు రుజువుగా పని చేస్తుంది. Nahum M. Sarna ప్రకారంగా, ఐగుప్తీ బాషలో “మోషే” అంటే “పుట్టబోయే వాడు” లేదా “కుమారుడుగా ఉండు” అని అర్థం; కానీ దాని హెబ్రీ రూపం, מֹשֶׁה (*Mosheh*), క్రియ రూపంలో מָשָׁה (*mashah*) అనువదించబడింది, మరియు “బయటకు తీయుట (నీటి నుండి)” అని దీని అర్థం. మోషే ఏ విధంగా రక్షించబడ్డాడు అని సూచించుట మాత్రమే కాదు గాని ఎర్ర సముద్రంలో, వారిని నీటినుండి బయటకు రక్షించుటకు దేవుడు మోషేను ఏ విధంగా వాడుకొన్నాడు అనుదానిని కూడా ఆ పేరు సూచిస్తుంది.[4]

“బయటకు తీయుట” అను పదమునకు “మోషే” అను ఐగుప్తు పదముతోనున్న పోలిక ఆధారంగా ఆ పదమునకు హెబ్రీ అర్థము రచయిత ద్వార జత చేయబడింది అని అనేక వ్యాఖ్యానకర్తలు అనుకొంటున్నారు. ఈ ఆలోచన యొక్క సమస్య ఏంటంటే **నీటిలోనుండి అతని తీసితినని చెప్పి** ఫరో కుమార్తె ఆయనకు మోషే అను పేరు పెట్టెనను చెప్పు వాక్యమును వారు పట్టించుకొనుటలేదు అన్నట్లు అనిపిస్తుంది వాక్యము చెప్పుచున్నదానిని ఒకడు అంగీకరించినట్లైతే, ఐగుప్తీయురాలైన రాకుమారి మోషేకు హెబ్రీ పదజాలంపై ఆధారపడి ఎలా పేరు పెట్టిందో ఆలోచిస్తే రాకుమారికి హెబ్రీ మరియు ఐగుప్తీ అను రెండు భాషలు మాట్లాడింది అందుచేత రెండు భాషలలో ముఖ్యమైన పేరును అతనికి పెట్టెను. R. Alan Cole చెప్పాడు, “ఒక ఐగుప్తీయురాలైన యజమానురాలు ఆదేశాలు ఇవ్వడానికి తమ ఇంటి సేవకుల యొక్క బాషను ఉపయోగించవచ్చు.”[5]

పశ్చిమ ఆసియాలో నున్న ఇతర దేశ కథలు పెట్టెలో పెట్టబడి మరియు రాకుమారి చేత కనుగొనబడిన మోషే కథను కొంతవరకు పోలియుంటుంది. ఉదాహరణకు, క్రీ.పూ. మూడవ సహస్రాబ్దిలో నివసించిన అక్కాడీయ రాజైన Sargonకి సంబంధించిన ఒక పురాణంలో, అతడు గడ్డితో చేయబడిన పెట్టెలో అతడు పెట్టబడి, యూఫ్రటీసు నదిలో విడిచిపెట్టబడి, మరియు తరువాత “నీటినుండి తీసిన” వారిచేత కనుగొనబడి, పెంచబడి రాజుగా అయ్యాడు అని చెప్పబడింది.[6]

అయితే, ఆ కథలో మరియు మోషే కథలోనున్న గొప్ప భిన్నత్వాలను Sarna తెలియజేస్తున్నాడు. ఉదాహరణకు, Sargon నదిలో పారవేయబడ్డాడు ఎందుకంటే “అతడు అక్రమ సంబంధం వలన పుట్టిన అనవసరమైన కుమారుడు”; విరుద్ధంగా, మోషే తనను ప్రేమించే తల్లి బలవంతం చేయబడినప్పుడు మాత్రమే ఆమె ద్వార నదిలో

ఉంచబడ్డాడు అప్పుడు కూడా తన సహోదరుని వీక్షించమని చెప్పుట ద్వార ఇంకను ప్రేమిస్తూనే ఉంది. Sargon ఒక సామాన్య వ్యక్తి చేత కనుగొనబడ్డాడు, కానీ మోషే మాత్రం రాకుమారి చేత కనుగొనబడ్డాడు. అదనంగా, Sargon విషయంలో, పురాణం యొక్క వీరుడు అతని తరువాత జీవితంలోనే తన యొక్క నిజమైన రాజరిక గుర్తింపును గూర్చి నేర్చుకొన్నాడు; కానీ మోషే మాత్రం, తన తల్లి చేత పెంచబడ్డాడు కాబట్టి, చిన్నప్పటినుండే అతడెవరో అతనికి తెలుసు (మరియు అతడు గుర్తించడానికి రాజ రక్తం లేదు). మరో మాటలలో, Sarna చెప్పిన విధంగా, "జానపద కూర్పుకు మరియు నిర్గమకాండము యొక్క కథనకు మధ్యనున్న సన్నిహిత సంబంధం అనేది చిత్రమైనది."[7] ఇటువంటి కథలు మోషే కథను చారిత్రక సత్యం కాక ఒక పురాణంగా రుజువు చేస్తుంది అని చెప్పడం విరుద్ధం.

## విమోచన సమయంలో మోషే ప్రయత్నాలు (2:11-15)

మోషే జీవితము యొక్క తరువాత నలభై యేండ్ల కాలము యొక్క ఆరంభమును గూర్చి నిర్గమ. 2:11-22 చెప్తుంది. తన జీవితంలో ఈ దశ రెండు సంఘటనలను ప్రారంభిస్తుంది: మొదటిగా, ఆయన ఐగుప్తీయుడను చంపి మరియు మిద్యానుకు పారిపోయి, అతని ఇంటిని అక్కడ కోల్పోయాడు (2:11-15). రెండవదిగా, రగూయేలు యొక్క ఏడుగురు కుమార్తెల పక్షమున మాట్లాడి, మరియు పర్యవసానంగా ఇంటిని మరియు భార్యను పొందాడు (2:16-22).

**11ఆ దినములలో మోషే పెద్దవాడై తన జనులయొద్దకు పోయి వారి భారములను చూచెను. 12అతడు ఇటు అటు తిరిగి చూచి యెవడును లేకపోగా ఆ ఐగుప్తీయుని చంపి ఇసుకలో వాని కప్పి పెట్టెను. 13మరునాడు అతడు బయట నడచి వెళ్లుచుండగా హెబ్రీయుడైన మనుష్యులిద్దరు పోట్లాడుచుండిరి. 14అప్పుడతడు అన్యాయము చేసినవాని చూచి - నీవేల నీ పొరుగువాని కొట్టుచున్నావని అడుగగా అతడు - మామీద నిన్ను అధికారినిగాను తీర్పరిగాను నియమించినవాడెవడు? నీవు ఆ ఐగుప్తీయుని చంపినట్లు నన్నును చంపవలెనని అనుకొనుచున్నావా అనెను. అందుకు మోషే - నిశ్చయముగా ఈ సంగతి బయలు పడిననుకొని భయపడెను. 15ఫరో ఆ సంగతి విని మోషేను చంప చూచెనుగాని, మోషే ఫరో యెదుటనుండి పారిపోయి మిద్యాను దేశములో నిలిచిపోయి యొక బావియొద్ద కూర్చుండెను.**

**వచనములు 11, 12. మోషే** కనికరము చేత ప్రజలను తమ భారముల నుండి విడిపించుటకు పిలువబడ్డాడని వాక్యభాగం తెలియజేస్తుంది. అందుచేతనే వాడు **హెబ్రీయుడను** కష్టపెడుతున్న **ఐగుప్తీయుడను** చంపెను. తరువాత అతనిని (శరీరమును) **ఇసుకలో కప్పి పెట్టెను.** మోషే కోపముగా ఉన్నప్పటికీ, అతడు మతి భ్రమించిన పరిస్థితిలో లేడు. అతనిది ముందుగా నిశ్చయించిన కార్యము: **అతడు ఇటు అటు తిరిగి చూచెను.** వాక్యభాగము అతని కార్యాలను సమర్థించదు; అందుచేత, మోషే సరైన పని చేసాడని పాఠకులు సమర్థించరు. ఒక తప్పును సరి చేయుటకు హత్య

చేయుటలో పాల్గొన్నప్పుడు ఈ వాక్యభాగం ఒక దృష్టాంతంగా పనిచేస్తుందని మనం ఊహించుకోకుడదు.[8]

**వచనములు 13-15. మరునాడు ఇద్దరు హెబ్రీయుల** మధ్య జరుగుతున్నటువంటి గొడవను ఆపుటకు ప్రయత్నించి, అన్యాయము చేసిన వానితో, **నీవేల నీ పొరుగువాని కొట్టుచున్నావని అడుగెను? నేరస్థుడు ఈ** విధంగా స్పందించెను, **మామీద నిన్ను అధికారినిగాను తీర్పరిగాను నియమించినవాడెవడు? నీవు ఆ ఐగుప్తీయుని చంపినట్లు నన్నును చంపవలెనని అనుకొనుచున్నావా అనెను?** ఈ ప్రశ్నలు ఎక్కువగా వ్యగ్యంతో మాట్లాడబడి, మోషే అధికారమును మనుష్యులు తిరస్కరించిన విధానమును ప్రదర్శిస్తుంది. అయితే, దేవుని సమయము ప్రకారంగా, తదుపరి మోషే ఇశ్రాయేలీయులందరికి నాయకుడిగా అయ్యాడు.

**మోషే** ఐగుప్తీయుడిని చంపిన విషయం ఇతరులకు తెలిసిపోయెనని గ్రహించినప్పుడు, అతడు **భయపడెను**. మోషే చేసిన పనిని గూర్చి **ఫరో** తెలిసికొన్నప్పుడు అతడు **మోషేను చంప చూచెను**. "విదేశీయులను తక్కువగా పరిగణించే గణనీయమైన జాతి అహంకార స్ఫూర్తిని ఐగుప్తీయులు పాటిస్తారు. విదేశీయుడు ఐగుప్తీయుడ్ని చంపడం అంటే అది ఒక గొప్ప నేరం."[9]

హెబ్రీ రచయిత ఇచ్చినట్లే (హెబ్రీ. 11:24-27) Stephen కూడా ఈ సంఘటనపై వివరణ ఇచ్చాడు (అపొ. 7:23-29). క్రొత్త నిబంధన రచయితలు ఈ క్రింది సమాచారమును జరిగిన దానికి జత చేసారు: (1) ఆ సమయానికి మోషే నలభై యేండ్ల గలవాడు (అపొ. 7:23). (2) "మోషే ఐగుప్తీయుల విద్యలను అభ్యసించి, మాటలయందును కార్యములయందును ప్రవీణుడై యుండెను" (అపొ. 7:22), మరియు "ఐగుప్తు ధనమును" పొందే అవకాశం ఉంది (హెబ్రీ. 11:26). (3) మోషే ఐగుప్తు రాకుమారి వద్ద జీవితమును ఆనందముగా గడుపుట కంటే ఉద్దేశపూర్వకముగా ఇశ్రాయేలును ఎన్నుకున్నాడు (హెబ్రీ. 11:24-26). (4) మోషే తనను ప్రత్యేకంగా ఇశ్రాయేలును విడిపించు విమోచాకుడిగా తలంచాడు. ఇది నిర్గమ. 2:11లో కనిపిస్తుంది, కానీ మరి ముఖ్యంగా ఇది అపొ. 7:23-25లో కనిపిస్తుంది. (5) హెబ్రీ. 11:27 ప్రకారంగా, ఐగుప్తు రాజు ఉగ్రతకు మోషే భయపడలేదు.

మోషే భయపడలేదు అని చెప్పడం ఒక సమస్యగా మారింది. మోషే విశ్వాసంతో "ఐగుప్తును విడచి, రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడచిపోయెను" అని హెబ్రీ పత్రికలో చెప్పబడినప్పటికీ (హెబ్రీ. 11:27), ఇతరులకు మోషే ఐగుప్తీయుడను చంపిన విషయం తెలిసినదని గ్రహించు, అతడు "భయపడి" మరియు **నిశ్చయముగా ఈ సంగతి బయలు పడెను అని** నిర్గమ 2:14లో **చెప్పాడు.**

మోషే భయపడ్డాడని ఒక ప్రేరేపణ గలిగిన రచయిత మరియు మరొక రచయిత అతడు భయపడలేదని ఎలా చెప్పగలరు? హెబ్రీ రచయితకు పాత నిబంధన బాగుగా తెలియునని మరియు నిర్గమకాండమునకు వ్యతిరేకంగా ఏమి చెప్పలేడని ఒత్తి చెప్పాలి. నిర్గమ. 2:14లో మోషే భయపడెను అని చెప్పబడింది కానీ ఆ భయము చేతనే అతడు ఐగుప్తును విడచి పారిపోయెనని వాక్యములో చెప్పబడలేదు. బహుశా, ఫరో ఆగ్రహము పట్ల మోషే మరొక రీతిలో విచారించియుండవచ్చు. తదుపరి, మోషే భయపడ్డాడనుటను

హెబ్రీ పత్రిక తిరస్కరించదు గాని అతడు ఐగుప్తును విడిచిపెట్టింది విశ్వాసముతోనే గాని భయముతో కాదని చెప్పబడింది.[10]

మోషే **మిద్యాను దేశములోకి** పారిపోయెను. అక్కడ ప్రజలు, మిద్యానీయులు, భార్యయైన కెతూర ద్వార అబ్రాహాము వంశస్థులు (ఆది. 25:2). ఆ కాలంలో మిద్యాను దేశంలో సీనాయి ద్వీపకల్పం భాగంగా చేర్చబడింది (3:1పై వ్యాఖ్యానం చూడండి). ఈ ప్రాంతంలో-ఇశ్రాయేలీయులను నడిపించే ప్రాంతంలో-మోషే తన జీవితం యొక్క మిగతా నలభై యేండ్లు గడుపుతాడు.

## మిద్యానులో మోషే జీవితం (2:16-22)

**[16]మిద్యాను యాజకునికి ఏడుగురు కుమార్తెలుండిరి. వారు వచ్చి తమ తండ్రి మందకు పెట్టుటకు నీళ్లు చేది తొట్లను నింపుచుండగా [17]మంద కాపరులు వచ్చి వారిని తోలివేసిరి. అప్పుడు మోషే లేచి వారికి సహాయము చేసి మందకు నీళ్లు పెట్టెను. [18]వారు తమ తండ్రియైన రగూయేలు నొద్దకు వచ్చినప్పుడు అతడు - నేడు మీరింత త్వరగా యెట్లు వచ్చితిరనెను. [19]అందుకు వారు - ఐగుప్తీయుడొకడు మందకాపరుల చేతిలో నుండి మమ్మును తప్పించి వడిగా నీళ్లు చేది మన మందకు పెట్టెననగా [20]అతడు తన కుమార్తెలతో - అతడెక్కడ? ఆ మనుష్యుని ఏల విడిచి వచ్చితిరి? భోజనమునకు అతని పిలుచుకొని రండనెను. [21]మోషే ఆ మనుష్యునితో నివసించుటకు సమ్మతించెను. అతడు తన కుమార్తెయైన సిప్పోరాను మోషే కిచ్చెను. [22]ఆమె ఒక కుమారుని కనినప్పుడు మోషే - నేను అన్యదేశములో పరదేశినై యుంటిననుకొని వానికి గెర్షోము అను పేరు పెట్టెను.**

**వచనములు 16, 17.** మిద్యానులో మోషే “బావి యొద్ద కూర్చుండెను” (2:15) మరియు అక్కడ **మిద్యాను యాజకుని యొక్క ఏడుగురు కుమార్తెలు** మందకు నీరు పెట్టుటకు అడ్డుకొనిన కొంతమంది **మందకాపరుల** నుండి వారిని రక్షించెను. మోషే స్పష్టంగా బాధింపబడుతున్న వారిపై కనికరపడే వ్యక్తి; బాధింపబడినవారికి సహాయం చేయడం ఈ అధ్యాయంలో ఇది మూడవ సారి. మొదట, ఇశ్రాయేలీయుడను కొడుతున్నవానిని చంపడం, మరియు తరువాత ఒక ఇశ్రాయేలీయుడు మరొక ఇశ్రాయేలీయుని చేత బాధింపబడుట నుండి రక్షించాడు. బహుశా, బాధలోనున్న వారిపై కనికరం చూపుట అనే లక్షణమే అతనిని ఒక విమోచకునిగా చేసింది.

**వచనము 18.** ఆ కుమార్తెల తండ్రి “మిద్యాను యాజకునిగా” వచనము 16లో సూచించబడ్డాడు, కానీ ఇక్కడ మాత్రం **రగూయేలు** అను పేరుతో గుర్తించబడ్డాడు. మిద్యాని యాజకుడు “యిత్రో”గా (3:1; 4:18; 18:1) లేదా “హోబాబు” గా (సంఖ్య. 10:29) పిలువబడ్డాడు. సంఖ్యా. 10:29లో గల హెబ్రీ వాక్యభాగము అస్పష్టంగా ఉంది, మరియు రగూయేలు లేదా హోబాబును మోషే యొక్క మామయగా గుర్తిస్తుంది. అయితే, న్యాయాధి. 4:11 హోబాబును మోషే మామ వలె, మరియు రగూయేలు హోబాబు తండ్రివలె గుర్తింపబడ్డాడు.[11] ఈ వాక్యభాగమునకు ఇతర అనువాదాలు కూడా ఉన్నాయి; సహజంగా యిత్రో మరియు రగూయేలు అనునవి మోషే మామకు

ప్రత్యమ్నాయ పేర్లు.

**వచనము 19.** తన కుమార్తె త్వరగా ఇంటికి చేరుకొనుటను బట్టి రగూయేలు ఆశ్చర్యపడిన పిమ్మట (2:18), **ఒక ఐగుప్తీయుడు** వారికి సహాయం చేసాడని వారు చెప్పారు. ఈ అధ్యాయం నుండి వెలువడిన మోషే చిత్రం ఏంటంటే ఒక ఇశ్రాయేలీయుడు ఐగుప్తీయుడిగా చేయబడ్డాడు - కనీసం ఆయన యొక్క మాటల్లో మరియు కనిపించుటలో. ఇంకను, ఆయన బాధపడు వారిపట్ల శ్రద్ధ చూపుతూ మరియు వారిని విడిపించుటకు చర్య తీసుకొన్నాడు. ఆయన బాహ్య రీతిగా బలముగలవాడుగా ఉన్నాడు; లేకుంటే ఐగుప్తీయుడ్ని చంపగలిగేవాడు కాడు లేదా **మందకాపరులను** వెళ్లగొట్టేవాడు కాడు.

**వచనము 20.** ఈ ఉత్సాహములన్నిటిలో, రగూయేలు కుమార్తెలు తమ విమోచకునికి అతిథిసత్కార్యాలు చేయడం మరచితిరి. ఫలితంగా, తమ తండ్రి తమను పునరావృత ప్రశ్నలతో మృదువుగా మందలించాడు: **అతడెక్కడ? ఆ మనుష్యుని ఏల విడిచి వచ్చితిరి?** అప్పుడు రగూయేలు ఒక ప్రత్యక్ష ఆజ్ఞతో ముగించాడు: **భోజనమునకు అతని పిలుచుకొని రండనెను.**

**వచనములు 21, 22.** మోషే మంచి కార్యములు యొక్క ఫలితం ఏంటంటే అతడు ఆ కుమార్తెల తండ్రి ఇంటికి ఆహ్వానించబడ్డాడు, **తన కుమార్తెయైన సిప్పోరాను** అతనికి వివాహంలో ఇచ్చాడు. వారికి ఒక **కుమారుడు** కలిగెను, అతనికి **గెర్షోము** (גֵּרְשֹׁם, *Gershom*) అని పేరు పెట్టెను. ఆ పేరు హెబ్రీ పదము *ger* (גֵּר) అనుదానికి అనుగుణ్యంగా ఉంది, అనగా "పరదేశి" లేదా "విదేశీ," మోషే ఆయన మిద్యానులో ఉన్నప్పుడు అతనిని "అన్యదేశములో పరదేశిగా" (2:22; KJV) చూచెను.[12]

మోషే ఐగుప్తులోని ఇశ్రాయేలీయులను విమోచించుటకొరకు చేసిన ప్రయత్నాలకు (2:11-15) మరియు మిద్యానులో రగూయేలు కుమార్తెలను విడిపించుటకు (2:16-22) మధ్యనున్న సారూప్యతలు మరియు వైవిధ్యాలను Brevard S. Childs పేర్కొన్నాడు. ఈ రెండు కథలు "బలహీనుల పట్ల మోషే యొక్క శ్రద్ధను చెప్తుంది ఇది ప్రజల మరియు దేశము యొక్క పరిమితి హద్దులను మించినది," మరియు ఈ రెండు కథలు మోషే "తను ఇంకను విడిపించని తన ప్రజలకు దూరంగా నివసించుటకు బలవంతం చేయబడ్డాడు." అయితే, కథనము మూడు విధాలుగా భిన్నంగా ఉంది. (1) మొదటి కథలో, మోషే శత్రువు ఎవరంటే మోషే ప్రజలను బాధించిన ఐగుప్తీయుడు; రెండవదిగా, ప్రజలను బాధించిన ఐగుప్తీయుని వలన మోషే తప్పుపట్టబడ్డాడు. (2) మొదటి దానిలో, ఐగుప్తీయునికి మరియు హెబ్రీయుడికి మధ్య గొడవ; రెండవది ఇశ్రాయేలీయులు కాని వారి మధ్య. (3) మొదటి దానిలో, మోషే తన ఇంటి నుండి పారిపోయాడు; రెండవ దానిలో, ఆయన ఇంటిని కనుకొన్నాడు.[13]

## దేవునికి ఇశ్రాయేలీయుల మొర (2:23-25)

**23ఆలాగున అనేక దినములు జరిగినమీదట ఐగుప్తు రాజు చనిపోయెను. ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి పనులనుబట్టి నిట్టూర్పులు విడుచుచు**

**మొరపెట్టుచుండగా, తమ వెట్టి పనులను బట్టి వారు పెట్టిన మొర - దేవునియొద్దకు చేరెను. [24]కాగా దేవుడు వారి మూలుగును విని, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెను. [25]దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను; దేవుడు వారియందు లక్ష్యముంచెను.**

**వచనములు 23-25.** అధ్యాయము 2లో నున్న సన్నివేశం మరల **ఐగుప్తును** గూర్చి మాట్లాడుతుంది. మోషే ప్రాణము తీయజూచిన **రాజు** చనిపోయెను, గాని దానిని బట్టి ఇశ్రాయేలీయుల జీవితము విశ్రాంతిగా లేదు. వారి బానిసత్వంలో, విశ్రాంతి కొరకువారు **దేవునికి మొరపెట్టిరి. దేవుడు వారి మూలుగును విని**, పితరులతో **తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెను.** చివరికి, తన ప్రజల, **అబ్రాహాము** సంతానము పట్ల తన చర్యను కొనసాగించుటకు దేవుని సమయము వచ్చెను.

Cole ఈ విధంగా వ్రాసాడు, "దేవుడు 'జ్ఞాపకము' చేసికొనును అని చెప్పడం ఆయన ప్రజలైన ఇశ్రాయేలీయుల పట్ల ఆయన తన రక్షణ కార్యాలను పదే పదే పునరావృత్తం చేస్తాడని మరియు ఈ విధంగా ఆయన తన వాగ్దానములను నెరవేర్చుతాడని, మరియు తన నిలకడను చూపుతాడని నిశ్చయించముగా చెప్పుటగా ఉంది."[14] దేవుడు ఇశ్రాయేలీయులను "జ్ఞాపకం" చేసుకొన్నాడను దానిని అర్థం చేసుకోవాలనుకొంటె ఈ క్రింది వాక్యభాగాలవలె దేవుడు ఇశ్రాయేలీయులను "మర్చిపోగలడు" అని గమనించాలి:

> నీవు మమ్ము నెల్లప్పుడును మరచిపోవుట ఏల?
> మమ్ము నింతకాలము విడిచిపెట్టుట ఏల? (విలాప. 5:20)
>
> నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండ నేను నిన్ను విసర్జింతును (హోషేయ 4:6).

"మర్చిపోవడం" అంటే "విడిచిపెట్టడం." "జ్ఞాపకము" చేసుకోవడం అంటే జ్ఞాపకముంచుకొనిన వానిని దీవించడం. నిజంగా, **దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను; దేవుడు వారియందు లక్ష్యముంచెను.**

# అన్వయము

## మోషే మరియు క్రీస్తు (అధ్యా. 2)

మోషే జీవితానికి మరియు యేసు క్రీస్తు జీవితానికి ఆకర్షణీయమైన సారూప్యతలు ఉన్నాయి. ఈ రెండిటిని పోల్చడానికి బైబిల్ మనల్ని ఆహ్వానిస్తుంది, మరి ముఖ్యంగా మోషే, "నావంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించును" అనే సత్యము చెప్పినందున (ద్వితీ. 18:15), ఈ వాక్యభాగము యేసు రాకడతో నెరవేర్చబడింది (అపొ. 3:22; యోహా. 1:21, 25; 6:14; 7:40 చూడండి). ఏ విధంగా వారిరువురు ఒకటిగా ఉన్నారు? ఏ విధంగా

అవి భిన్నంగా ఉన్నాయి? ఈ పోలికల వలన మనమేమి నేర్చుకోవచ్చు?

*మోషే మరియు క్రీస్తు ఇద్దరు కూడా హింసల సమయంలో జన్మించారు.* ఐగుప్తులోని మగశిశువులను చంపమని ఫరో ఆజ్ఞాపించుటను గూర్చి మనం చదివినప్పుడు, మరొక సందర్భం వైపు మన మనసు దూకుతుంది - రెండేండ్లు మరియు రెండేండ్ల లోపు మగ బిడ్డలను చంపుమని ఫరో అజ్ఞాపించుట (మత్తయి 2:16). ఈ రెండు సంఘటనల్లో, దేవుని వార్తాహరులు - దేవుని సహాయం చేత - మరణం నుండి తప్పించుకొన్నారు. మోషే జన్మించినప్పుడు, ఐగుప్తీ పాలకుడు హెబ్రీ మగ పిల్లలదందరినీ చంపుటకు ప్రయత్నించాడు. యేసు జన్మించిన కొంత కాలానికి, యూదా పాలకుడైన హేరోదు ఇశ్రాయేలు మగ బిడ్డలను చంపుటకు ప్రయత్నించాడు. మోషే మరియు యేసు ఇద్దరు కూడా దేవుని సహాయం ద్వార మరణం నుండి తప్పించుకున్నారు.

*మోషే మరియు క్రీస్తు ఇద్దరు కూడా ఒక మాదిరికరమైన జీవితమును జీవించారు.* ఇద్దరు కూడా "సాత్వికులు"గా చెప్పబడ్డారు (సంఖ్యా. 12:3; మత్తయి 11:28-30). వారిద్దరూ కూడా వారి ప్రజలను ప్రేమించారు, వారి సొంత కీర్తిని విడిచిపెట్టారు, మరియు వారి కొరకు విజ్ఞాపన చేసారు (నిర్గమ. 32:11-14; మత్తయి 23:37-39; యోహా. 17 చూడండి).

వాస్తవానికి, భిన్నాలు కూడా ఉన్నాయి. మోషే ప్రశంసనీయమైన జీవితం జీవించగా (హెబ్రీ. 11:23-29), పాపమునకు దోషిగా ఉన్నాడు (నిర్గమ. 2:11-15; సంఖ్యా. 20:1-13). దీనికి విరుద్ధంగా యేసు, పాపరహితమైన జీవితం జీవించాడు (హెబ్రీ. 4:15). మోషే ప్రజల యొక్క నేరమును భరిస్తానని చెప్పాడు - దేవుడు తిరస్కరించాడు (నిర్గమ. 32:32). కానీ, యేసు ప్రజల పాపములను మోసాడు. ఇది కేవలం యూదుల కొరకు చేయలేదు, కానీ అందరి కొరకు (మత్తయి 26:28; 2 కొరింథీ. 5:21).

*మోషే మరియు క్రీస్తు ఇద్దరు కూడా దేవుని ప్రతినిధులు.* మోషే ద్వార ధర్మశాస్త్రం వచ్చింది (యోహా. 1:17); కానీ క్రీస్తు వచ్చినప్పుడు, అతడు దేవుడు ప్రతినిధి అయ్యాడు (హెబ్రీ. 1:1, 2; యోహా. 3:34; 7:16-18). ఒక విధంగా, క్రీస్తు న్యాయపరమైన వ్యవస్థను స్థాపించనప్పటికీ ఒక నూతన నియమమును ఇచ్చినవాడు (గలతీ. 6:2). రెండు చట్టాలు రెండు విధాలుగా ఇవ్వబడినవి: ఒకటి మోషే ద్వార మండుచున్న పర్వతం నుండి వచ్చింది (హెబ్రీ. 12:18-24); మరొక పర్వతంపై క్రీస్తు నిశబ్దంగా బోధించినప్పుడు మరొక నియమం ఇవ్వబడింది (మత్తయి 5-7). ఈ రోజు, మనం మోషే కంటే కూడా క్రీస్తును వినాలి (మత్తయి 17:5; యోహా. 1:17; హెబ్రీ. 1:1, 2).

*మోషే మరియు క్రీస్తు ఇద్దరు కూడ అద్భుత కార్యాలు చేసారు.* దేవుని ప్రతినిధిగా మరియు విమోచాకుడుగా, అద్భుత కార్యాలు చేయడానికి మోషేకు శక్తి అవసరం తద్వారా ఇశ్రాయేలీయులకు మరియు ఐగుప్తీయులకు ఈయన దేవుని ప్రతినిధియని తెలియాలి. అదే విధంగా, బోధకుడు మరియు దేవుని ప్రవక్తయని నిశ్చయించడానికి యేసు అద్భుత కార్యాలు చేసాడు (అపొ. 2:22; యోహా. 3:1, 2; 20:30, 31). రెండింటికి మధ్య భేదం ఏంటంటే మోషే చనిపోయాడు మరియు అలాగే ఉన్నాడు. యేసు మూడు దినముల తరువాత మరణం నుండి తిరిగి లేచాడు.

*మోషే మరియు క్రీస్తు దేవుని ప్రజలను విడిపించారు.* మోషే ఒక గొప్ప విమోచకుడిగా, దేవుని ప్రతినిధిగా బానిసత్వంలో నుండి దేవుని ప్రజలను విడిపించడానికివచ్చాడు. క్రీస్తు కూడ పాపమును బానిసత్వంలో నుండి మానవాళిని విడిపించడానికి వచ్చాడు (లూకా 19:10; యోహా. 8:32). మోషే నిష్కళంకమైన గొర్రెపిల్లను బలి ఇచ్చుట చేత మోషే తన పనిని ముగించాడు (నిర్గమ. 12); క్రీస్తు తనను తాను అర్పించుట చేత తన పనిని ముగించాడు (యోహా. 10:15-18).

*మోషే మరియు క్రీస్తు నమ్మకమైన పని కొరకు పరలోక బహుమతిని అందుకొన్నారు.* ఆయన క్రీస్తు రూపాంతర సమయంలో కనిపించెను గనుక మోషే యొక్క నిత్య రక్షణను గూర్చి మనం సందేహపడలేము. అదే విధంగా, యేసు, తన మరణము మరియు పునరుత్థానము తరువాత, మహిమపరచబడ్డాడు (అపొ. 2:36; ఫిలిప్పీ. 2:9-11). నిజంగా, క్రీస్తుకు మరియు మోషేకు మధ్య మరొక తేడా ఏంటంటే మోషేను అనుసరిచుట వలన అతని యొక్క నిత్య రక్షణను పంచుకోవచ్చని దేవుడు వాగ్దానం చేయలేదు, కానీ క్రీస్తును అనుసరించువారికి తన మహిమను పంచుటకు సమర్థుడు మరియు ఇష్టముగలవాడు (ప్రకటన 3:21).[15]

*ముగింపు.* మోషేను అనేకమంది అనుసరించి మరియు ధర్మశాస్త్రమునకు నమ్మకంగా ఉన్నట్లే, మనం కూడా యేసు క్రీస్తుకు మరియు ఆయన ద్వార వచ్చిన బయల్పాటుకు నమ్మకంగా ఉండి దానిని అనుసరించుటకు నిర్ణయించుకోవాలి! మనం అది చేయుటలో విఫలమైతే, మోషే మాటలను అతిక్రమించినవాని కంటే గొప్ప ప్రమాదంలో ఉంటాము (హెబ్రీ. 2:1-4).

## ఇశ్రాయేలు విమోచనలో దేవుని దైవ సహాయము (అధ్యా. 2)

దేవుని దైవ సహాయము వలన, ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్నారు. ఇశ్రాయేలీయుల విస్తరణను అడ్డుకొనుటకు ఫరో ప్రయత్నం విఫలమైనప్పుడు మరియు మోషే ఫరో ఇంట్లో పెరిగి మరియు మిద్యాను అరణ్యంలో నలభై యేండ్లు గడిపినప్పుడు దేవుని దైవ సహాయము కనిపిస్తుంది. అయితే, దేవుని ఏర్పాటును గూర్చి రెండు సత్యాలు గమనించాలి. (1) దేవుడు చెడును (పాపమును) చేయలేనప్పటికీ, మానవుని పాప కార్యముల నుండి ఆయన మంచిని తీసికొని రాగలడు (రోమా. 8:28). ఇశ్రాయేలు మగశిశువులను చంపడం పాపం, కానీ దేవుడు ఆ పాపం నుండి మంచిని తెచ్చాడు. (2) దేవుని ఏర్పాటులో ప్రజలు తమ పాత్రలను పోషిస్తారు. మోషే తల్లి తన బిడ్డను ఉంచిన విధానాన్ని బట్టి ఆయన రక్షించబడ్డాడు అనే విషయమును గుర్తించాలి. దేవుడు తన పనిని నెరవేర్చడానికి దైవ కటాక్షము చొప్పున మానవ జ్ఞానమును ఉపయోగించడం ఖచ్చితంగా ఒక ఉదాహరణ. మన వివేకవంతమైన అత్యంత నైపుణ్యం కలిగిన కృషి దేవుడిచ్చు అవకాశాలకు జతకలసినప్పుడు, దేవుని దైవకృత కార్యములు మన ద్వారా జరుగుతాయి.

### మోషే తల్లి - నిస్వార్థ మాతృత్వమునకు ఒక ఉదాహరణ (2:1-10)

మోషే తల్లి తన బిడ్డను ప్రేమించింది మరియు దేవుని సహాయం చేత తన ప్రాణమును రక్షించి మరియు అతనికి దాది ఆయెను. సమూయేలు తల్లి వలె, ఆయనకు పాలిచ్చుటమాన్పించిన తరువాత, దేవుని పని కొరకు ఆమె అతనిని అప్పగించుటకు ఇష్టపడెను. ఇశ్రాయేలీయుల మేలు కొరకు మరియు అతని మంచి కొరకు మోషే తల్లి కూడా అతనిని ఫరో కుమార్తె యొద్దకు తీసుకు వెళ్లెను. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు వారి పట్ల శ్రద్ధ వహించి మరియు వారు పెద్దవారైనప్పుడు వారికి వారే దేవునిలో ఎదిగి మరియు దేవుని సేవ చేయుటకు వారి అనుమతించడమే తల్లుల యొక్క పని అని వారు గ్రహించాలి.

### మోషే నిర్ణయం (2:11-22)

మోషే ఏ విధంగా ఐగుప్తు యొక్క ఆనందమును మరియు కీర్తిని విడచి దేవుని సేవ చేసాడో నిర్గమ. అధ్యాయము 2లో స్పష్టంగా వివరంగా చెప్పబడింది. ఈ ప్రసంగము యొక్క ముఖ్యాంశము హెబ్రీ. 11:24-27లో నుండి తీసుకొనవచ్చు.

### మోషే ప్రతిభ మరియు దేవుని పిలుపు (2:11-22)

మోషే న్యాయమును కోరి మరియు బాధింపబడువారిని విమోచించు వ్యక్తి అని నిర్గమ. 2లో చెప్పబడింది. దేవుడు అతని యొక్క ప్రతిభను మరియు శ్రద్ధను గుర్తించి మరియు తన ప్రజలకు విమోచాకుడిగా అతనిని పిలచాడు. పరిస్థితిని మరో కోణంలో చూచే మార్గం కనిపిస్తుంది ఇక్కడ: దేవుడు మోషేకు ఒక విమోచాకుడిగా ప్రతిభలను ఇచ్చాడు మరియు మోషే ఆ ప్రతిభలను తన చిన్నప్రాయంలోనే స్పష్టం చేసాడు. "దేవుడు ఎటువంటి తలాంతులను నాకు ఇచ్చాడు? వాటిని గ్రహించి దేవుడు నన్ను ఏమి చేయుటకు పిలచాడు?" అని ప్రతి వ్యక్తి తనను తాను ప్రశ్నించుకోవాలి.

---

సూచనలు

[1]See Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *The Brown-Driver-Briggs Hebrew and English Lexicon* (Boston: Houghton, Mifflin and Co., 1906; reprint, Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 373-75. [2]మోషే తల్లిదండ్రులు, అమ్రాము మరియు యొకెబెదుగా నిర్గమ. 6:20లో గుర్తించబడ్డారు. [3]మోషే సహోదరి, మిర్యాము, మొదట నిర్గమ. 15:20లో ప్రవక్తిగా మరియు అహరోను సహోదరిగా చెప్పబడింది. [4]Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 32-33. [5]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 59. [6]Sarna, 29-30. [7]Ibid., 30. [8]పాత నిబంధన కథనములలో, సహజంగా రచయిత యొక్క లక్ష్యం ఏంటంటే కొన్ని ప్రయోజనాలను సాధించుటకు మాత్రమే కథను చెప్పేవారు తప్ప ఒకవేళ ఆ కథలో నున్నవారు "విశ్వాస వీరులలో" ఒకరైన్నప్పటికీ వారి గురించి నీతులు చెప్పుటకు మాత్రం కాదు.

అందుచేత, ఒకవేళ కొంతమంది లేదా దైవికమైన వ్యక్తి చెడుగా కనిపించే పని చేసినప్పుడు, అది ఖచ్చితంగా మంచిదే అన్న ఆలోచనను పాఠకులు చేయకూడదు. [9]John H. Walton and Victor H. Matthews, *Genesis-Deuteronomy,* The IVP Bible Background Commentary (Downers Grove, Ill.: InterVarsity Press, 1997), 87. [10]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 321-22.

[11]Note on Exodus 2:18, Bruce M. Metzger and Roland E. Murphy, eds., *The New Oxford Annotated Bible with the Apocrypha*, rev. and enl. (New York: Oxford University Press, 1991), 71. [12]John I. Durham, అనేక వ్యాఖ్యానకర్తలకు వ్యతిరేకంగా, అతడు పరదేశిగా నున్న అన్యదేశం ఐగుప్తుగా మోషే సూచించాడని చెప్తున్నారు. (John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 [Waco, Tex.: Word Books, 1987], 23-24.) [13]Brevard S. Childs, *The Book of Exodus: A Critical, Theological Commentary*, The Old Testament Library (Louisville: Westminster Press, 1974), 32. [14]Cole, 24. [15]మోషే మరియు క్రీస్తు పోలికలను మరియు వ్యతిరేకతలను చూడడానికి వేరే మార్గాలు కూడా ఉన్నాయి. James Burton Coffman తన వ్యాఖ్యానం యొక్క ఉపోద్ఘాతంలో క్రీస్తుకు మరియు మోషేకు మధ్య ఇరవై పోలికలను నమోదు చేసాడు. "మోషే క్రీస్తు రకం" అను శీర్షికలో, ఆయన వారి జననాలలో ఈ సమాంతరాలను పేర్కొన్నాడు: "యేసు, మరియు మోషే ఇద్దరు కూడా యువరాణుల కుమారులు, యేసు అద్భుతంగా పుట్టాడు, మోషే దత్తతు తీసుకొనబడ్డాడు. ఇద్దరు తమ ఆనందమును విడచి పేదలతో గుర్తించబడ్డాడు. యేసు పరలోకమును విడిచిపెట్టాడు; మోషే ఫరో అంతఃపురమును విడచాడు. ఇద్దరు తిరస్కరించబడ్డారు. యేసు తన సొంత జనుల చేత, మోషే తన సహోదరుల చేత" (James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* [Abilene, Tex.: ACU Press, 1985], xx-xxi, 23-24).